మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



# కుల వృత్తులకు గౌరవం

● రాష్ట్ర పర్యాటక, ఆబ్కారి శాఖమంత్రి శ్రీనివాస్‌గౌడ్

● 200ల మందికి రూ. లక్ష ఆర్థిక సహాయం

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 8 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలోనే కులాలకు, కుల వృత్తులకు గౌరవం వచ్చిందని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శిల్పారామంలో జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో బిసి వెనుకబడిన కులాల వారికి ఇస్తున్న ఆర్థిక సహాయంతో భాగంగా 200లమంది లబ్దిదారులకు లక్ష రూపాయల చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశ పెట్టిందని, ముఖ్యంగా రైతులకు రైతుబంధు, రైతుభీమా, పేదల ఆడపిల్లల పెళ్లిళ్లకు కళ్యాణలక్ష్మి, ఆసరా పెన్షన్లు వంటి ఎన్నో పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాక ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ, బిసిలకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నామని, ఇందులో భాగంగానే వెనుకబడిన తరగతుల కులాల వారికి ఇచ్చే ఆర్థిక సహాయం కింద లక్ష రూపాయల చెక్కులను అందజేస్తున్నట్లు తెలిపారు.తమ ప్రభుత్వ హయాంలోనే కులాలు, కుల వృత్తులకు గౌరవం తీసుకు రావడం జరిగిందని, కుల వృత్తులకు పూర్వ వైభవాన్ని తెచ్చామని,అన్ని కులాల వారికి హైదరాబాదులో ఆత్మగౌరవ భవనాల నిర్మాణంతో పాటు, జిల్లా కేంద్రంలో సైతం అన్ని కులాల వారికి కమ్యూనిటి హాల్‌లను నిర్మించామని స్మశాన వాటికలను ఇచ్చామని చెప్పారు. బిసి వెనుకబడిన వారికి ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ముడా ఛైర్మన్ గంజి వెంకన్న ముదిరాజ్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రాజేశ్వర్‌గౌడ్,డిసిసిబి వైస్ ఛైర్మన్ కె. వెంకటయ్య, జిల్లా రైతుబంధు అధ్యక్షులు గోపాల్ యాదవ్, మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ రాజేష్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ తాటి గణేష్, ఎంపిపి సుధాశ్రీ, వైస్ ఎంపిపి అనిత, మహబూబ్‌నగర్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటి ఛైర్మన్ రహమాన్, వైస్ ఛైర్మన్ గిరిధర్‌రెడ్డి, కౌన్సిలర్ రామ్‌లక్ష్మణ్, ఎంపిటిసి వడ్ల శేఖర్, జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ సంక్షేమ అధికారి ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి : మంత్రి శ్రీనివాస్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 8 ప్రభాతవార్త:** గత సంవత్సరం కంటే ఘనంగా ఈ సంవత్సరపు దసరా ఉత్సవాలు నిర్వహించాలని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని దయానంద విద్యామందిర్‌లో ఆర్యసమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా ఉత్సవ కమిటి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంవత్సరం నిర్వహించనున్న దసరాఉత్సవాల సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణలోనే ఎక్కడా లేనివిధంగా ధ్వజదారి కార్యక్రమాన్ని మహబూబ్‌నగర్‌లో నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమం అత్యంత అద్భుతంగా ఉంటుందని ఈ సంవత్సరం నిర్వహించే కార్యక్రమం మరింత సంబరంగా నిర్వహించాలని అన్నారు. ఉత్సవ ఊరేగింపుఅత్యంత అద్భుతంగా ఉండాలని,ఈ సంవత్సరం ఊరేగింపులో బాణాసంచా,స్వాగత తోరణాలు,కళాజాత, కళాకారుల కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టాలని, అత్య ధిక సంఖ్యలో ప్రజలను భాగస్వామ్యం చేసి దసరా ఉత్స వాలు విజయవంతం చేయాలని అన్నారు. ట్యాంక్‌బండ్‌ను అన్ని రకాలుగా అభివృద్ధి చేసిందున ఇకపై నిర్వహించే అన్ని కార్యక్రమాలను అక్కడ నిర్వహిస్తే బాగుంటుందని ముఖ్యంగా బతుకమ్మ ఘాట్, శిల్పారామం, ఐలాండ్ అందుబాటులో ఉన్నాయని, వీటిన్నింటిని ఉపయోగించుకునే విధంగా నిర్వహించాలని చెప్పారు. పండగలోపు 20 ఫీట్ల ఎత్తైన జమ్మి వృక్షాన్ని సైతం ఏర్పాటు చేయాలని అన్నారు. తన తరపున ఉత్సవాల నిర్వహణకు అవసరమైన సహా యం చేస్తానని మంత్రి తెలిపారు. ఈ సంవత్సరం ధ్వజ దారిగా కుమార స్వామిని కమిటి మంత్రి సమక్షంలో నిర్ణయించింది. జిల్లా రైతుబంధు అధ్యక్షులు గోపాల్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థఅధ్యక్షులు రాజేశ్వర్‌గౌడ్, ముడా ఛైర్మన్ గంజివెంకన్న, మున్సిపల్ వైస్ ఛైర్మన్ గణేష్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ముత్యాలప్రకాష్, డా.మురళీధర్, చంద్రయ్య పాల్గొన్నారు.

# అభివృద్ధికి అండగా నిలవాలి

● పదేళ్లలో వనపర్తికి వందేళ్ల భవిష్యత్ నిర్మించాం.. ● తాగునీటికి,సాగునీటికి లోటు లేకుండా తీర్చిదిద్దాం

● రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగి రెడ్డి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి క్రైం, అక్టోబర్ 8,ప్రభాతవార్త:** సీఎం కేసీఆర్ నేతృత్వంలో చేపట్టిన అభివృద్ధికి అండగా నిలవాలని మంత్రి నిరంజన్‌రెడ్డి కోరారు.ఆదివారం హైదరాబాద్‌లోని వంగా అంతరెడ్డి గార్డెన్‌లో మణికొండ వంచపటీ కాలనీల్లో నివసిస్తున్న వనపర్తి ఓటర్ల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లలో సీఎం కేసీఆర్ సహకారంతో వనపర్తికి వందేళ్ల భవిష్యత్తు నియమించమన్నారు.తాగునీటికి,సాగునీటికి లోటు లేకుండా తీర్చిదిద్దామని పేర్కొన్నారు.లక్ష పై చిలుకు ఎకరాలకు సాగునీరు తీసుకువచ్చాం..మరో 25 వేల ఎకరాలకు సాగునీరు రాబోతుందని తెలిపారు.పాలమూరు,రంగారెడ్డి ఎత్తిపోతలతో దక్షిణ తెలంగాణ సస్యశ్యామలమవుతుందని చెప్పారు.వనపర్తిలో మెడికల్,ఇంజనీరంగ్,ఫీషరీస్,వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలల ఏర్పాటుతో విద్యారంగం బలోపేతం కృషి చేశామన్నారు.నూతనంగా నిర్మించబోయే ఐటీ టవర్ వనపర్తికి మరో ఐకాన్‌గా నిలుస్తుందన్నారు.గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిని గమనించి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. విద్య, వైద్యం, కరంటు, వ్యవ సాయ,ఉపాధి రంగాలలో గణనీయమైన ప్రగతి సాధించామన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని మరోసారి ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున ఓటర్లు హాజరైన్నారు.





ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి, పాల్గొన్న ఓటర్లు

## లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో మరోసారి మోసమా!

-డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



మాట్లాడుతున్న డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట, అక్టోబర్ 8 ప్రభాతవార్త:** 2018 ఎన్నికలకు ముందు నల్లమల్ల ప్రాంతంలో ఎత్తిపోతల పథకాలను ఏర్పాటు చేస్తామని అచ్చంపేట బహిరంగ సభలో ఇచ్చిన హామీ ఏమైందని డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రశ్నించారు. ఆదివారం అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓట్ల కోసం నీలా డ్రామాలాడుతున్న బీఆర్ఎస్ నాయకులకు రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పేందుకు అచ్చంపేట ప్రాంత ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. శ్రీ లక్ష్మి చెన్నకేశవ, ఉమా మహేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ కాకుండా మరో 2 లిఫ్ట్ ఇరిగేషన్లను ఏర్పాటు చేస్తామని మరోసారి మోసం చేసేందుకే బీఆర్ఎస్ నాయకులు కుట్రలు పన్నుతున్నారని ఆయన పేర్కొన్నారు. కృష్ణ రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు అనుమతులు ఎక్కడ ఉన్నాయని, నీటి కేటాయింపులు, అటవీశాఖ అనుమతులు తీసుకున్నారా అని, డీపీఆర్ సర్వే రిపోర్టు ఏవి లేకుండానే ప్రాజెక్టు వచ్చింది, నీళ్లు వస్తాయని ప్రజలను నమ్మించేందుకు కుట్రలు పన్నుతున్నారని, ఆ కుట్రలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఆయన పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన అచ్చంపేట నియోజకవర్గ ప్రజలు బీఆర్ఎస్‌ను నమ్మే పరిస్థితిలో లేరని, సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మభ్య పెట్టి మరోసారి అధికారంలోకి రావడానికి చూస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## టీఎస్‌పీఎస్సీ బోర్డును రద్దు చేసి డీఎస్సీ పోస్టులను పెంచాలి

- మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి



సమావేశంలో మాట్లాడుతున్న తల్లోజు ఆచారి

**కల్వకుర్తి, అక్టోబర్8 ప్రభాతవార్త:** టీఎస్‌పీఎస్సీ బోర్డును రద్దు చేసి డీఎస్సీ పోస్టులను పెంచుతూ ప్రతి నిరుద్యోగికి రూ.1లక్ష నష్ట పరిహారం చెల్లించాలని మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి డిమాండ్ చేశారు. విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో నిరుద్యోగ దీక్ష, కోట్లాడి కోరి తెచ్చుకున్న తెలంగాణలో గ్రూప్-1 కొలువులను కోటి రూ॥లకు అమ్ముకుంటున్న దుస్థితికి నిరసనగా విద్యావంతుల వేదిక కల్వకుర్తి ఆధ్వర్యంలో జేఏసీ శిబిరం వద్ద రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. 1969 ఉద్యమకారులు బాలయ్య, సుధాకర్, బాలస్వామిగౌడ్, జంగయ్య, గోపాల్, సదానందంగౌడ్‌లు దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా టీఎస్‌పీఎస్సీ బోర్డును ప్రక్షాళన చేసి జనార్ధన్‌రెడ్డిని అరెస్ట్ చేయాలని, ప్రతి నిరుద్యోగికి రూ.1లక్ష నష్ట పరిహారం అందించాలని ఆచారి డిమాండ్ చేశారు. దీక్షలో కూర్చున్నవారు రాజేందర్, సత్యం, మొగులయ్య, అనంతరాములు, లింగంతో పాటు 15 మంది దీక్ష చేపట్టారు. దీక్ష కార్యక్రమానికి మద్దతుగా బీజేపీ నాయకులు దుర్గప్రసాద్, నర్సింహ్మా, రవిగౌడ్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ విజయ్‌కుమార్‌రెడ్డి, శ్రీకాంతరెడ్డి, సీఐటీయూ నాయకులు ఆంజనేయులు తెలిపారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు అండ ఉంటుంది

**వీపనగండ్ల, అక్టోబర్ 8,ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలోని సంగి నేని పల్లి గ్రామంలో మాల అయ్యన్న అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు బాధితుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు ఏదైనా సమస్య ఉంటే వారిని ఆదుకోవడానికి బిఆర్ఎస్ ప్రభుత్వం,ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నివేళలా ముందు ఉంటారని చెప్పడం జరిగింది.ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గెలుపు దిశగా కాంగ్రెస్ దూకుడు

-ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



ఎమ్మెల్సీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న నాయకులు

**కల్వకుర్తి, అక్టోబర్ 08 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అధికార పార్టీ అవలంభిస్తున్న తీరును ఎండగట్టి ప్రజల అభివృద్ధికి ముందడుగు వేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో మద్దతు పెరిగి రానున్న ఎన్నికల్లో గెలుపు దిశగా దూకుడు పెంచిందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్లు మండలంలోని పోలేపల్లి గ్రామానికి చెందిన 50 మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాడ్గుల మండలంలోని ఆయా గ్రామాల్లోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన నాయకులకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ మాటలతో మాయం చేసే పార్టీయేని, ప్రజల అభ్యున్నతి, రాష్ట్ర అభివృద్ధిని మరిచి స్వలాభ అభివృద్ధికి పాటు పడుతున్న కల్వకుంట్ల కుటుంబ పాలనకు చరమగీతం పాడేందుకు అనాటి తెలంగాణ ఉద్యమాన్ని ఆసరాగా తీసుకొని నేటి అరాచక పాలనను అంతమొందించేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నడుం బిగించి కంకణబద్ధులై ముందుకు సాగుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో పిట్టల దొరల వలే మాయ మాటలు చెప్పి మాయాజాలంతో మరోసారి గద్దెనెక్కేందుకు చూస్తున్న బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలకు తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఈ దఫా తెలంగాణకు చేసిన అన్యాయాన్ని గుర్తించి ఇంటికి పంపించే విధంగా సిద్ధమవుతున్నారని, ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలోనే పథకాలు, ప్రారంభోత్సవాలు గుర్తుస్తున్నాయా అని ఆయన ప్రశ్నించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే తన స్వలాభం కోసమే అహర్నిశలు కృషి చేస్తున్నారు తప్ప నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి మండిపడ్డారు. మారుమూల గ్రామాల్లో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బీఆర్ఎస్ సమావేశాలు నిర్వహించి పార్టీలో చేరే కార్యకర్తలు ఉండకపోవడంతో తమ పార్టీలో కూడా ఇతర పార్టీల నాయకులు చేరుతున్నారని ప్రజలను నమ్మించడానికి తమ పార్టీ కార్యకర్తలకే కండువాలు కప్పి సంబురాలు చేసుకోవడం ఎమ్మెల్యేకు సిగ్గుచేటు కరంగా లేదా అని ఎమ్మెల్సీ ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అనితావిజయ్, అంజన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## సుస్థిర పాలన, సుస్థిర ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

◆ ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ◆ 400 అంగన్‌వాడీ కేంద్రాలకు కూర్చీలు, టేబుల్స్ పంపిణీ

**అచ్చంపేట, అక్టోబర్ 8 ప్రభాతవార్త:** సుస్థిర పాలన, సుస్థిర ప్రభుత్వం ఉంటేనే రాష్ట్ర, దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు. ఆదివారం అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా 400అంగన్‌వాడీ కేంద్రాలకు 4 కూర్చీలు, ఒక టేబుల్ చొప్పున అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణీలకు తెలంగాణ ప్రభుత్వం మధ్యాహ్న భోజనం, పౌష్టికాహారం సౌకర్యాన్ని కల్పిస్తుందని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అంగన్‌వాడీ టీచర్లను, సిబ్బందికి వేతనాలు పెంచారని, అంగన్‌వాడీ టీచర్ల బాగోగులను పట్టించుకున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కిందన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పోకల మనోహన్, మున్సిపల్ ఛైర్మన్ ఎడ్ల నర్సింహ్మాగౌడ్, మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ అరుణ, పదర జెడ్పీటీసీ రాంబాబునాయక్, సీడీపీఓదమయంతి, లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు ఉన్నారు.



అంగన్‌వాడీలకు కూర్చీలు, టేబుల్స్ అందిస్తున్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

## పత్తికి మద్దతు కల్పించి రైతులను ఆదుకోవాలి

-టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ మోపతయ్య



**అచ్చంపేట, అక్టోబర్8 ప్రభాతవార్త:** పత్తి రైతులకు క్వింటాల్‌కు రూ.11వేల మద్దతు ధర కల్పించి వారిని ఆదుకోవాలని టీడీపీ అచ్చంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ మోపతయ్య డిమాండ్ చేశారు. ఆదివారం అచ్చంపేట మండలంలోని దేవులతాండ, మన్నెవారిపల్లి గ్రామాల్లో పర్యటించి వ్యవసాయ పొలాల్లో పత్తి పంటను పరిశీలించి రైతులతో మాట్లాడారు. వర్షాల కారణంగా ఈ సంవత్సరం పంటలు సమృద్ధిగా లేక పూర్తిగా నష్టపోయామని, పెట్టుబడులు వెళ్లడమే ఇబ్బంది కరంగా ఉంటుందని రైతు ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు ఎకరాల్లో పత్తి పంటను సాగు చేస్తే కనీసం పెట్టుబడికి,కూలీలకు సరిపోను రాలేదన్నారు.అనంతరం డాక్టర్ మోపతయ్య మాట్లాడుతూ పత్తి రైతులకు మనోధైర్యం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రైతును రాజు చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని గొప్పలు చెప్పు కోవడమే తప్ప ఏ నాడు పట్టించుకున్న పాపన పోలేదన్నారు. ఇప్పటికైన పత్తి రైతులకు మద్దతు ధర రూ.11వేలు పలికించి వారిని ఆదుకునే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సాగు చేసిన పంటలకు పెట్టుబడులు రావడం కష్టంగా ఉందని, రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, రైతుల బాధను అర్థం చేసుకొని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ పార్టీ కార్యనిర్వహణ కార్యదర్శి పెబ్బేటినిరంజన్, నాయకులు కాశన్న, శ్రీనయ్య, ఆంజనేయులు, అశోక్, వీరయ్య, అంజమ్మ, సక్రీ, చిన్న అంజమ్మ దితరులు ఉన్నారు.

## కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లోకి..

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో భారీగా చేరికలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, అర్టోబర్8, ప్రభాతవార్త:** జడ్చర్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లోకి వలసలు కొసాగుతున్నాయి. జడ్చర్ల మండలం గోప్లాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గుర్రాల నర్సింహులు,మల్లెపోగు యాదయ్య,శివ సహా 40మందికిపైగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈమేరకు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ కష్టాలు చూశామని మళ్లీ అధికారంలోకి వస్తే కరెంట్ కష్టాలు తప్పవని భావించి నిరంతరంగా విద్యుత్ సరఫరా చేస్తున్నా బీఆర్ఎస్ ప్రభుత్వానికి తమ మద్దతు ఉంటుందన్నారు. గత తొమ్మిదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందని, అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేశారని చెప్పారు. అదేవిధంగా బాలానగర్ మండలం వీరన్నపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు సుమారు 50మందికి పైగా బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పార్టీలో కష్టపడి నిబద్ధతో పని చేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందన్నారు. ప్రభుత్వం పథకాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలు సూచించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ ఛైర్మన్ కోడ్గల్ యాదయ్య, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్,నాయకులు పిట్టల మురళి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరుతున్న గోప్లాపూర్ నాయకులు

## బిఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి

● కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి



వెంగలాయిపల్లిలో శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బీరం

**పానుగల్, అక్టోబర్8,ప్రభాతవార్త:** టిఆర్ఎస్ హయాంలోనే గ్రామాలు మరింత అభివృద్ధి చెందాయని గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు బాటలో నిలిపేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు.ఆదివారం మండల పరిధిలోని పలు గ్రామాలలో భవనాలకు రహదారులకు భూమి పూజలు చేశారు.అలాగే నిర్మించిన భవనాలను రహదారులను ప్రారంభించారు ఈ సందర్భంగా మండల పరిధిలోని మల్లాయిపల్లి గ్రామంలో రెండు కోట్ల రూపాయలతో బిటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు అలాగే గ్రామంలో 26 లక్షల రూపాయలతో నీటి ఎత్తిపోతులను ఆయన ప్రారంభించారు అనంతరం చింతకుంట లోని పాఠశాల భవనాన్ని ప్రారంభించారు దవాజిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవన ప్రారంభోత్సవం కావించారు అలాగే అన్నారం గ్రామంలో 10 లక్షల రూపాయలతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవన ప్రారంభోత్సవం చేశారు వెంగలాయిపల్లి గ్రామంలో కమ్యూనిటీ హాల్ తో పాటు సిసి రోడ్లకు భూమి పూజ చేశారు అదేవిధంగా షాగాపూర్ గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం తో పాటు పాఠశాలలో విద్యార్థులకు ప్రాజెక్టర్ను, అందజేశారు అనంతరం చిక్కేపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీతో పాటు, నిర్మించిన వంతెనను ఎమ్మెల్యే ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోని తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్‌వన్‌గా నిలిపేందుకు అహర్నశలు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు.గ్రామాల అభివృద్ధి ధ్యేయంగాదశాబ్దాలుగా నోచుకోని పనులకు శ్రీకారం చుట్టి అభివృద్ధి ప్రదాతగా నిలిచారని అన్నారు పదేళ్ల కాలంలోనే అనేక కార్యక్రమాలు చేపట్టి అనేక సంక్షేమ పథకాలతో పాలుట రాష్ట్రాన్ని ముందంజలో నిలిపారని అన్నారు సీఎం కేసీఆర్ సారథ్యంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేయడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మామిళ్ళపల్లి శ్రీధర్ రెడ్డి మండల రైతుసమన్వయ సమితి అధ్యక్షులువెంకటయ్య నాయుడు తాలుకా నాయకులు రంగినేని అభిలాష్ రావు నాయకులు దశరథం నాయుడు, ఆయా గ్రామాల సర్పంచులు.ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు ఉన్నారు.

## ఒంటెద్దు పోకడలు మానుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**వనపర్తి క్రైం, అక్టోబర్8,ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ ఒంటెద్దు పోకడలు మానుకొని అందర్నీ కలుపుకొని సమన్వయంతో ముందుకెళ్లాలని మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,జిల్లా యువజన నాయకులు గంధం రంజిత్ కుమార్ కోరారు.పెబ్బేరు కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి స్థానికంగా ఉన్న కౌన్సిలర్,మండల మాజీ ప్రజా ప్రతినిధులకు,నాయకులకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా,కేవలం తనకు అనుకూలంగా ఉన్న నాయకులను ప్రక్కలో పెట్టుకొని ప్రెస్ మీట్ పెట్టడం తగదన్నారు.జిల్లా అధ్యక్షులు హెూదాలో ఉన్న మీరు వర్గాలుగా విభజించడం ఏంటని ప్రశ్నించారు.అదే విధంగా మండల పార్టీ అధ్యక్షుడు కూడా కొంత మంది నాయకులకు మాత్రమే సంచారం ఇస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. సమావేశంలో అధికార పార్టీ అగడాలను ఎండగట్టెది పోయి సొంత పార్టీ నాయకుల పై దుమ్మెత్తి పోయడం సమంజశం కాదన్నారు.పార్టీలో ఆటుపోట్లు ఉండడం సహజమే,వాటిని నివారించేందుకు కార్యకర్తలు సమావేశం ఏర్పాటుచేసి హితబోధన చేయాలన్నారు.అందరి సమక్షంలో మవవీరు ఇచ్చే ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తామన్నారు.గతంలో కొందరిని వెంట పెట్టుకొని కార్యక్రమాలకు పూనుకున్న విషయాలను మీ దృష్టికి తీసుకువచ్చుమని వివరించారు.ఒక నుంచి మీరు ఏ కార్యక్రమాలు చేపట్టిన పట్టణ,మండల నాయకులకు తెలియకుండ నిర్వహించ వద్దని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,జిల్లా బీసీ సెల్ నాయకులు రాములు యాదవ్,ఎస్సీ సెల్ మాజీ కోశాధికారి దూపం సర్వేశ్,మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదంర్శి వెంకటేష్, కంచిరావుపల్లి గ్రామ అధ్యక్షుడు రాములు,వినయ్,రాజు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలకు అన్నదానం



అశా కార్యకర్తలకు అన్నదానం చేసిన ఆదిరమణారెడ్డి

**బాలానగర్, అక్టోబరు 8 ప్రభాతవార్త:** బాలానగర్ మండల కేంద్రంలో ఆశా వర్కర్ల వంటావార్పు కార్యక్రమానికి బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఆది రమణారెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం ఈ మేరకు ఆదిరమణారెడ్డి మాట్లాడూ ప్రభుత్వం ఆశ కార్యకర్తల సమస్యలను సానుకూల దృక్పథంతో ఆలోచన చేసి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శంకర్ నాయక్, రాజేశ్వర్‌రెడ్డి, బాలానగర్ ఓబిసి సెల్ అధ్యక్షులు యాదయ్య, యూత్ అధ్యక్షులు రఘుయాదవ్, అసెంబ్లీ సెక్రెటరీ లక్ష్మణ్ నాయక్, ఉడిత్యాల యాదయ్య, బాలానగర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఎటిఎం నర్సింలు, జంగయ్య, హాతిరాం, శ్రీనివాస్, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్ మండల రజక సంఘం నూతన కమిటీ ఎన్నిక



రజక సంఘం నూతన కమిటీ

**బాలానగర్, అక్టోబరు 8 ప్రభాతవార్త:** బాలానగర్ మండల రజక సంఘం నూతన కమిటిని ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటి అధ్యక్షుడుగా చిట్యాల శంకర్, ఉపాధ్యక్షుడిగా సి. చెన్నయ్య, ప్రధాన కార్యదర్శిగా ఆర్.భాస్కర్, కోశాధికారిగా ఆర్సీ ఎంనవీన్‌కుమార్, కార్యదర్శిగా సి. నర్సింలు, జైపాల్, కార్యవర్గ సభ్యుడిగా సి. రమేష్, యువత మండలాధ్యక్షుడుగా రేవల్లి నరేష్, ఉపాధ్యక్షుడిగా సి. సతీష్, ప్రధాన కార్యదర్శిగా ఆర్. ప్రదీప్‌కుమార్, కోశాధికారిగా జై.మధు, కార్యదర్శిగా సి. కృష్ణ తదితరులను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు యాదయ్య, జంగయ్య, రవి, కృష్ణయ్య, మధు, గ్రామ అధ్యక్షుడు రాములు, రామయ్య పాల్గొన్నారు.

## ముదిరాజ్ ఆత్మీయసమ్మేళనానికి వెళ్ళిన ముదిరాజ్‌లు

**దేవరకద్ర, అక్టోబరు8 ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లో శుక్రవారం జరిగిన ముదిరాజ్‌ల ఆత్మీయసమ్మేళ నానికి దేవరకద్ర మండలంలోని ముదిరాజ్‌లు అధిక సంఖ్యలో బయలుదేరి వెళ్ళారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్‌లోని ఎర్ర సత్యం విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం వివిధ వాహనాలలో ముదిరాజ్‌లు హైద్రాబాద్‌కు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజమూరి శ్రీనివా సులు, రఘువీరవర్మ, మత్స్యసహకార పారిశ్రామిక సంఘ ం అధ్యక్షుడు వెంకట్రా ములు, ఉపాధ్యక్షుడు చిన్న కురుమన్న, బుచ్చన్న, ముదిరాజ్ సంఘం నాయకులు లక్ష్మీనారాయణ, అంజనేయులు, చెన్నప్ప , కాటికెల శ్రీను. ఊషన్న, యాదయ్య, నరేందర్, నరేశ్ పాల్గొన్నారు.

## రాజోలిలో కేసీఆర్ స్పోర్ట్స్ కిట్ల పంపిణీ

**దేవరకద్ర, అక్టోబరు 8 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండలం రాజోళిలో ఆదివారం కేసీఆర్ స్పోర్ట్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యంపీడీఓ శ్రీనివాస్, సర్పంచ్ కృష్ణవేణి రామకృష్ణ, యంపీటీసీ కిష్టన్న, బీఆర్ఎస్ పార్టీ మండలం అధ్యక్షుడు శివకుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, వార్డు సభ్యుడు అంజనేయులు, నాయకులు వెంకటేశ్, పెద్ద అంజనేయులు, శ్రీనివాసులు, అంజనేయులు, మన్యంకొండలతో పాటు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చిల్లర విమర్శలు మానుకోవాలి..

-కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు అంకూ సురేందర్



**వంగూరు, అక్టోబర్8 ప్రభాతవార్త:** అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలో సోమవారం నిర్వహించనున్న కేటీఆర్ బహిరంగ సభ అనివార్య కారణాల వల్ల వాయిదా పడటంతో ప్రతిపక్ష నాయకులు చిల్లర విమర్శలు చేస్తున్నారని, అలాంటి విమర్శలు మానుకోవాలని కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు అంకూ సురేందర్ హెచ్చరించారు. ఆదివారం వంగూరు మండలం పోల్కంపల్లి గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశాలు వాయిదా పడటం అనివార్య కారణాల వల్ల కానీ చేత కాక కాదని, ఈ విషయాన్ని ప్రతిపక్ష నాయకులు గుర్తించుకోవాలని ఆయన సూచించారు. రానున్న రోజుల్లో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి చూయిస్తామని ఆయన సవాల్ విసిరారు. బహిరంగ సభ వాయిదా పడటంతో విలేకరుల సమావేశానికి సుమారు 100 మంది కార్యకర్తలు వచ్చారని, బహిరంగ సభ నిర్వహిస్తే ఎంత మంది వెళ్తారో గుర్తించాలని ఆయన హితవు పలికారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రారంభోత్సవాలు.. శంకుస్థాపనలు

- గత వారం రోజులుగా బిజీ బిజీగా గడుపుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, అర్టోబర్ 8, ప్రభాతవార్త:** జడ్చర్ల నియోజకవర్గంలో గత నాలుగు రోజులు నిత్యం పదుల సంఖ్యలో అభివృద్ధి పథకాలకు ప్రారంభోత్స వాలు, శంకుస్థాపన చేస్తూ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి బిజీ బిజీగా గడుపుతున్నారు. అయితే ఈ వారంలో నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో ఇప్పటికే పూర్తయిన పథకాలను ప్రారంభిస్తున్నారు. అయితే ఎలక్షన్ కోడ్ వచ్చిన తర్వాత అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు, ప్రారంభోత్స వాలు చేయడం జరుగదు కాబట్టి అవిమళ్లీ ప్రజలకు అందుబాటులోకి రాకుండా పోయే అవకాశం ఉన్నందునా నిత్యం 20నుంచి30 ఆపైగా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొంటున్నారు.

**మీవెంటే మేముంటాం..** బీఆర్ఎస్ ప్రభుత్వం తమకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని, అన్ని విధాలుగా సహకారం అందిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని జడ్చర్ల ఆర్య వైశ్య సంఘం నాయకులు తీర్మాణం చేశారు. ఈమేరకు తీర్మాణం చేసిన కాపీని ఎమ్మెల్యేకు అందజేశారు. గత తొమ్మిదేండ్లలో తెలంగాణతోపాటు జడ్చర్ల బాగా అభివృద్ధి చెందిందని ఉపాధి, ఉద్యోగ అవకాశాలు సైతం పెరిగాయన్నారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గెలుపునకు తమ పూర్తి సహకారం అందిస్తామని తీర్మాణం చేశారు. అనంతరం జడ్చర్ల మండలం గంగాపూర్ గ్రామంలో నిర్మించిన రైతువేదికను ఎమ్మెల్యే ప్రారంభించారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధి నుంచి బోయలకుంట వరకు రూ.1.20కోట్ల నిధులతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా జడ్చర్ల మండలం చర్లపల్లిలో రూ.1.40కోట్లతో నిర్మించిన 24డబుల్ బెడ్రూం ఇండ్లను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం సీఎం కేసీఆర్ కానుకగా గ్రామంలో ఆడపడుచులకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్స వాలు చేశారు. అలాగే జడ్చర్ల మండలం బూర్గుపల్లి నూతనంగా నిర్మించిన 33కేవీ ఎలక్ట్రిక్ సబ్ స్టేషన్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, మూర్కెట్ కమిటీ చైర్మన్ మన్నెం గోవర్ధన్‌రెడ్డి, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్, నాయకులు పిట్టల మురళి, నాగిరెడ్డి, రాఘవేందర్, మాజీ వార్డు సభ్యుడు కేశవులు తదితరులు పాల్గొన్నారు.





# బతుకులు మారలే..కల్వకుంట్ల కుటుంబం బాగు పడింది

- రాజరిక పాలనకు చరమగీతం పాడుదాం : కాంగ్రెస్ పార్టీ నేత కూచకుళ్ల రాజేష్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నేత కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 08 ప్రభాతవార్త:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే బడుగు, బలహీన వర్గాల బ్రతుకులు మారి రాష్ట్రం బాగు పడుతుందని ఎంతో మంది విద్యార్థులు, యువకులు అమరులై తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెడితే బడుగుల బ్రతుకులు మారలేదు కానీ కల్వకుంట్ల కుటుంబం బాగుపడిందని కాంగ్రెస్ పార్టీ నేత కూచకుళ్ల రాజేష్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ఆదివారం ప్రజా చైతన్యయాత్రలో భాగంగా తాడూర్ మండలం తుమ్మలసూర్ గ్రామంలో నిర్వహించిన గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామ ప్రజలకు కూచకుళ్ల రాజేష్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ గావించి గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి హయంలో సీసీ రోడ్లు, మసీద్, బీసీ కమ్యూనిటీ హాల్, ట్రాన్స్‌ఫార్మర్స్, ఇందిరమ్మ ఇండ్లు, చెక్ డ్యాం వంటి అభివృద్ధి పనులను చేపట్టారు. నేడు రాష్ట్రంలో కొనసాగుతున్న రాజరిక పాలనలో బీఆర్ఎస్ పార్టీ అగ్ర నాయకులు కల్వకుంట్ల కుటుంబ అనుచరులు మాత్రమే బాగుపడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను అనుభవిస్తూ కోట్లు గడిస్తున్నారే తప్ప రాష్ట్రాభివృద్ధికి పాటు పడటం లేదని ఆయన విమర్శించారు. ఏ గ్రామంలో చూసిన అభివృద్ధి బీసీ బంధు, మైనార్టీ బంధు, దళితబంధు అనే పేర్లు వ్రాయడమే తప్ప ఏ ఒక్కరికి ఏ బంధు రాలేదని, రానున్న మూడు నెలల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందామని ఆయన పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే సీఈఓ అని చెప్పుకుంటున్నారని, సీఈఓఒక ప్యాక్టరీలో, ఒక కంపెనీకి ఉంటారు కానీ మన నాగర్‌కర్నూల్‌కు అవసరం లేదని, నాగర్‌కర్నూల్‌కు సేవకుడు అవసరమని, అందుకే నేను వచ్చానని, సేవకుడిగా ప్రజలకు సేవలందిస్తానన్నారు. కార్యక్రమంలో తాడూర్ జెడ్పీటీసీ రోహిణి గోవర్ధన్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ వైస్ ఎంపీపీ నిర్మల, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు తిరుపతి గౌడ్, హరీష్‌గౌడ్, శాయిన్‌పల్లి సర్పంచ్ అవంతి, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# అగ్రకులాల అధిపత్యానికి చరమగీతం పాడుదాం!

-ఎన్నాళ్లీ బానిస బ్రతుకులు : బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్‌యాదవ్



బహిరంగ సభ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**వంగూరు, అక్టోబర్8 ప్రభాతవార్త:** బడుగు, బలహీన వర్గాల బీసీ ప్రజలపై అగ్ర కులాల నాయకుల అధిపత్యం చెలాయించి జీవనోపాధి కూడా కరువయ్యే విధంగా బీసీ వర్గాలను అణిచివేతకు గురి చేస్తూ నానా హింసాలకు పాల్పడుతున్న అగ్రకులాల అధిపత్యానికి చరమగీతం పాడుదామని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్‌యాదవ్ హెచ్చరించారు. ఆదివారం వంగూరు మండల కేంద్రంలో ఈ నెల 11న వంగూరు గేటు వద్ద ఉన్న వైవీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే బీసీల సమ్మేళన బహిరంగ సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ పార్టీల్లో పనిచేస్తు్న బీసీ కార్యకర్తలు, నాయకులను జెండాలు, బ్యానర్లు కట్టే వరకే ఉపయోగిస్తూ అధిపత్యం, అధికారం మాత్రం అగ్రకులాల నాయకులు అనుభవిస్తూ బీసీ నాయకులను బానిసలుగా మారుస్తున్న తీరును ఎండగట్టి పోరాడితే పోయేదేముంది బానిస సంకెళ్లు అనే నినాదాన్ని ఎత్తుకొని రానున్న ఎన్నికల్లో బీసీల ఐక్యతను చాటేందుకు ప్రతి బీసీ కార్యకర్త ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. వంగూరు గేటు వద్ద నిర్వహించే బీసీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని, ఈ కార్యక్రమాన్ని పార్టీలకతీతంగా ప్రతి బీసీనాయకులు, యువకులు హాజరై బీసీల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీలను ఓట్లు వేసే యంత్రాలుగా చూస్తున్నారు తప్ప బీసీలనుఎక్కడ కూడా రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించలేకపోతున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో ఉన్నటువంటి బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై చర్చించడం కోసం ఈ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామన్నారు. బీసీలను ఆర్థికంగా, రాజకీయంగా ఎదుర్కొం టున్న ఇబ్బందుల నుంచి బయటకు వచ్చి రాజ్యాధికారమే ధ్యేయంగా ముందుకు సాగాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు జువ్వ కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి పుల్ల య్యయాదవ్, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు క్యామ మల్లయ్య, జిల్లా ప్రధానకార్యదర్శి ఎర్రవోలు వెంకటేష్ ముదిరాజ్, బీసీసంఘం నాయకులులాలుయాదవ్, సురేందర్, ఎల్లగౌడ్, బుచ్చయ్య, డిండి బాలస్వామి, దశరథం, గెల్వయ్యగౌడ్, సురేష్, రమేష్, సత్యనారా యణ, సాయిలు, అనిల్, గెల్వయ్య తదితరులు ఉన్నారు.

## హైందవ సామ్రాజ్య విస్తరణకు పోరాడిన యోధుడు ఛత్రపతి శివాజీ

● ఛత్రపతి శివాజీ మహరాజ్ రథయాత్ర విజయవంతం చేద్దాం : రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం జిల్లా అధ్యక్షులు వసంతపు వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 8 ప్రభాతవార్త:** హిందూ జాగరనేదేంగా హిందూ జగతి సంరక్షణ లక్ష్యంగా ప్రతినబూని పోరాడిన యోధుడు ఛత్రపతి శివాజీ అని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ జిల్లా అధ్యక్షులు రథయాత్ర ప్రముఖ వసంతపు వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం పాలమూరు పట్టణ కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించి 350 సంవత్స రాలు పూర్తి చేసుకుంటున్న శుభ సందర్భంగా తెలంగాణ ప్రాంతంలో ఛత్రపతి శివాజీ మహరాజ్ రథయాత్ర చేపట్టడం జరుగుతుందన్నారు. జోగులాంబ శక్తిపీఠం నుంచి ఈ రథయాత్ర ప్రారంభమై సోమవారం పాలమూరు జిల్లా కేంద్రానికి చేరుకోనుందన్నారు. పాలమూరు విశ్వవిద్యాలయం నుండి వన్‌టౌన్ చౌరస్తా, గడియారం చౌరస్తా, తెలంగాణ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా మీదుగా టిటిడి కళ్యాణ మండపానికి చేరుకోనుందని వారు తెలిపారు. రాత్రి 7 గం.లకు తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యణ మండపం దగ్గర ఈ రథయాత్ర కార్యక్రమం ఉంటుందన్నారు. కావున హిందూ బంధువులు హిందూ యువకిశోరాలు అత్యధికంగా పాల్గొని ఈ రథయాత్రను విజయవంతం చేయాల్సిందిగా వారు కోరారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు శివాజీ మహరాజ్ రథయాత్ర సభ్యులు మధ్యరెడ్డి, రఘురాంరెడ్డి, దొడ్లజనార్ధన్, హరినాథ్ పాల్గొన్నారు.

# మన్యంకొండలో కన్నులపండువలా తిరుచ్చిసేవ



మన్యంకొండలో స్వామి వారి తిరుచ్చిసేవ నిర్వహిస్తున్న పురోహితులు

**దేవరకద్ర, అక్టోబరు8 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు తిరుచ్చి సేవపై స్వామివారిని ఊరేగించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భ గుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు శ్రీదేవిభూదేవి సమేతంగా స్వామివారి తిరుచ్చిసేవను నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు, భక్తుల హరినామశ్చ రణ, కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసిభక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిధ పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు:** మన్యంకొండలో తిరుచ్చిసేవ సందర్భంగా స్వామి వారు తిరుచ్చిసేవపై శ్రీదేవిభూదేవి సమేతంగా ఊరే గుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు, బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్ కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది సుదర్శన్, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరికలు



పార్టీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 08 ప్రభాతవార్త:** తాడూర్ మండల కేంద్రానికి చెందిన రమేష్(కేకేఆర్ టీం)100 మంది యువకులు నాగర్‌కర్నూల్ అభివృద్ధి ఎమ్మెల్యే మర్రన్నతోనే సాధ్యమని, మర్రన్న వెంటే మేము అంటూ కాంగ్రెస్, బీజేపీ పార్టీలను వీడి బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి సమక్షంలో చేరారు. పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలోకి నూతనంగా చేరేవారందరికి మనస్ఫూర్తిగా స్వాగతం పలుకుతున్నామని, నాగర్‌కర్నూల్ నియోజకవర్గాన్ని యువకుల సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు తన ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు పేద ప్రజల కోసం చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

తెలుగు దేశం ఇంచార్జ్ పగిడాల శ్రీనివాస్



**వీపనగండ్ల, అక్టోబర్8, ప్రభాతవార్త:** వీపనగండ్ల మం డల కేంద్రంలోని గోవర్ధనగిరి గ్రామంలో కొల్లాపూర్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పగిడాల శ్రీనివాస్ పర్యటించారు. ఆదివారం గోవర్ధనగిరి గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం ప్రజల వద్దకు పగిడాల కార్యక్రమంలో పగిడాల శ్రీనివాస్ గడప గడపకు వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యల గురించి అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వస్తుందని గతపాలకులు కొల్లాపూర్ నియోజకవర్గాన్ని గ్రామాలను సమస్యలతో వదిలేశారని నాకు వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో ఒక అవకాశం ఇస్తే కొల్లాపూర్ నియో జక వర్గాన్ని అభివృద్ధి చేస్తానని వారు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలు గుదేశం పార్టీ కార్య కర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## హైకోర్డ్ ప్రభుత్వ న్యాయ వాదిగా అడ్వకేట్ రవి



**పానుగల్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** తెలంగాణ హైకోర్టులో ప్రభుత్వ న్యాయవాది (జి.పి)గా వనపర్తి జిల్లా పానుగల్ మండలం కేతేపల్లి గ్రామానికి చెందిన అడ్వకేట్ ఎన్.రవి కుమార్ నియమితులయ్యారు. ఇటీవల కాలంలో న్యాయవాది వృత్తిలో డాక్టరేట్ పొందారు. ప్రభుత్వ న్యాయవాదిగా నియమితులైన సందర్భంగా గ్రామస్థులు, బిఆర్ఎస్ పార్టీ మండల టీం, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు. జీపీ కోసం కోసం సహకరించిన కొల్లాపూర్ఎమ్మెల్యే బీరంహర్షవర్ధన్‌రెడ్డికి రవికుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కల్వకుర్తి వాసవీక్లబ్ కేసీజీఎఫ్‌కు అవార్డులు



అవార్డులతో వాసవి, వనితాక్లబ్ సభ్యులు

**కల్వకుర్తి, అక్టోబర్08 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని వాసవీక్లబ్ భవన్‌లో శనివారం రాత్రి నిర్వహించిన ఇరువెంటి బృందానవం రీజియన్ కాన్ఫరెన్స్‌లో కల్వకుర్తి వాసవీ వనితాక్లబ్‌లకు అవార్డులు దక్కాయి. కార్యక్రమంలో కల్వకుర్తి వాసవీ వనితాక్లబ్‌లకు డివిజన్ స్థాయిలో సూపర్‌బెస్ట్ క్లబ్‌గా, కల్వకుర్తి వాసవీక్లబ్ సూపర్‌బెస్ట్ ప్రెసిడెంట్‌గా చిదిరే శ్రీనివాసులు, సూపర్‌బెస్ట్ ప్రధాన కార్యదర్శిగా కల్వ ఆంజనేయులు, సూపర్‌బెస్ట్ కోశాధికారిగా దుగ్గి అశోక్‌కుమార్, వనితాక్లబ్ నుంచి బెస్ట్ ప్రెసిడెంట్‌గా శ్రీ లక్ష్మి, తృతీయ బెస్ట్ సెక్రటరిగా కల్వ లక్ష్మి, తృతీయ బెస్ట్ సెక్రటరీగా ధనలక్ష్మిలకు అవార్డులు వరించాయి. కల్వకుర్తి వాసవీ, వనితాక్లబ్‌లకు అవార్డులు రావడంతో కల్వకుర్తి నియోజకవర్గ వాసవీ, వనితాక్లబ్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ



**కల్వకుర్తిరూరల్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపల్ పరిధిలో సిలార్‌పల్లి 5వ వార్డులో కల్వకుర్తి మాజీ ఇన్‌చార్జి, సర్పంచ్ పస్పుల రాంరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మృతుడి గృహానికి చేరుకొని మృత దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతుడి కుటుంబానికి అండగా ఉండి ఆదుకుంటానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, బీఆర్ఎస్ నాయకులు రంగారెడ్డి, సూరి తదితరులు ఉన్నారు.

## ఆత్మగౌరవ సభకు తరలిన ముదిరాజ్‌లు



**వెల్దండ, అక్టోబర్8 ప్రభాతవార్త:** సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభకు వెల్దండ మండలం నుంచి ముదిరాజ్‌లు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ముదిరాజ్‌లు మాట్లాడుతూ ముదిరాజ్‌లకు అన్ని రాజకీయ పార్టీలు సముచిత స్థానం కల్పించాలని, ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఎ లోకి మార్చాలని డిమాండ్ చేశారు. తరలి వెళ్లిన వారిలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు మల్లేష్ ముదిరాజ్, మాసుల బాలరాజు, బొక్కల శ్రీనివాస్, ఎర్ర శ్రీనివాస్, రంగరాతి శ్రీశైలం, క్యాసారపు మల్లేష్, సిల్కేశ్వరం, గణేష్, శివ, బొక్కల చంద్రశేఖర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## ప్రమాద బాధితుడికి ఆర్థిక సాయం



ప్రమాద బాధితుడిని పరామర్శిస్తున్న కేశమల్ల కృష్ణ

**వెల్దండ, అక్టోబర్8 ప్రభాతవార్త:** పెద్దాపూర్ గ్రామ పంచాయతీలోని కలిమిరాళ్ల తాండకు చెందిన ఆర్.సందీప్‌నాయక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కేశమల్ల కృష్ణ శంషాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సందీప్‌నాయక్‌ను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు.

## మున్సిపల్ కార్మికుల ధర్నా విజయవంతం

**వనపర్తి క్రైం, అక్టోబర్8, ప్రభాతవార్త:** తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిన్ యూనియర్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదివారం వనపర్తి మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు చేపట్టిన ధర్నా విజయవంతమైంది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ నేడు సీఐటీయూ నేతృత్వంలో మున్సిపల్ కార్మిక సంఘంతో రాష్ట్ర ప్రభుత్వం చర్చించే చర్యల్లో కార్మికుల సమస్యల పైన సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే నిరవధిక సమ్మె చేపడుతామని హెచ్చరించారు. మున్సిపల్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఎన్.ఎం.ఆర్ తదితర కార్మికులందరినీ రెగ్యులరైజ్ చేయడంతో పాటు ఐ.ఆర్ మున్సిపల్ కార్మికులకు వర్తింపు చేయాలన్నారు. కనీస వేతనం రూ.21 వేల ఇవ్వాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మి కులకు అన్ని కార్మిక చట్టాలు వర్తింపజేయాలని తెలిపారు. భవన ఇతర నిర్మా ణ కార్మికుల సంక్షేమ బోర్డులో మున్సిపల్ కార్మికులను సభ్యులుగా చేర్చుకొని సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏం.చంద్రయ్య మాట్లాడుతూ ప్రమాదల్లో మరణిస్తున్న కార్మికులకు 25 లక్షలు ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశ పెట్టాలని, దహర సంస్కారాలకు 30000 ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 10 లక్షలు ఇవ్వాలని, వారసులకు ఉద్యోగం ఇవ్వాలని, వారసులు లేని వారికి 15 లక్షలు రిటర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు యాదగిరి, పట్టణ అధ్యక్షులు గద్దం కురుమయ్య, నాయకులు బాలు, శాంతయ్య, నరేష్, కృష్ణయ్య, వెంకటమ్మ, చిట్టెమ్మ, భగవంతు, లక్ష్మయ్య, కొండయ్య, కృష్ణయ్య, పరమేశ్వర్‌తదితరులుశాని టేషన్ వాటర్‌వర్కర్స్, ఎలక్ట్రికల్ తదితరవిభాగాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జనంపల్లి క్రికెట్ లీగ్

- నేటి నుంచి నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**మహబూబ్‌నగర్ బ్యూరో, అర్టోబర్ 8, ప్రభాతవార్త:** జడ్చర్లలో క్రికెట్ సందడి ప్రారంభం కానున్నది. యూత్ కాంగ్రెస్ , ఎన్ఎస్‌యూఐ వారి ఆధ్వర్యంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుధ్‌రెడ్డి పర్యవేక్షణలో జడ్చర్ల నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభంకానున్నాయి. ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదని నిర్వహకులు చెప్పడంతో మరిన్ని టీంలు పాల్గొనే అవకాశం ఉన్నది. ఈమేరకు మొదటి బహుమతి కింద రూ.2లక్షలు, ద్వితీయ బహుమతి కింద రూ.లక్ష, తృతీయ బహుమతి కింద రూ.50వేలు అందజే యనున్నారు. మ్యాన్ ఆఫ్‌ది సిరీస్ కిందరూ.10వేలు, బెస్ట్‌బౌలర్, ఫీల్డర్, బ్యాట్స్‌మన్ కింద రూ.5వేల చొప్పున అందజేయనున్నట్లు నిర్వహకులు సూచించారు. ఈమేరకు సోమవారం జడ్చర్లలో పోటీలను అనిరుధ్ రెడ్డి ప్రారంభించనున్నట్లు తెలిపారు. జేఆర్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసినట్లు నిర్వహకులు చెప్పారు.

## టాలివుడ్ చిత్రపరిశ్రమలో పనిచేస్తున్న వారితో డీసీసీ అధ్యక్షుడి ఆత్మీయ సమావేశం

**దేవరకద్ర, అక్టోబరు8 ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లోని పంచవటి కాలనీలో శుక్రవారం జరిగిన దేవరకద్ర నియోజకవర్గానికి సంబందించిన టాలివుడ్ చిత్రపరిశ్ర మలో పనిచేస్తున్న వారి ఆత్మీయసమావేశంలో మహబూబ్‌నగర్ డీసీసీ అధ్య క్షుడు జి.మధుసూధన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో చిత్రపరిశ్రమలో పనిచేసే వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం తుంగలో తొక్కిందని ఆరోపించారు. అనంతరం చిత్ర పరిశ్రమలో పనిచేస్తున్న వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ఇక మీదట వారికి అండగా ఉంటానని భరోస ఇచ్చారు. మీరు కూడ తనకు అండగా ఉండా లని మధుసూధన్‌రెడ్డి కోరారు.

